**నీలగిరి ఎక్స్‌ప్రెస్**

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 223 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 24-11-2025 పేజీలు -8 | వెలః రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

గోలిసోడతీసి వేలితోడనునొక్క
బుస్సుమనుచు పొంగె బుడుగలెల్ల
ఘాటుగానునుండ గటగట త్రాగితి
దాహబాధతీరె దానితోడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


- స్వర్ణ రథంపై సత్య సాయి చిత్రపటానికి ఊరేగింపు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- హాజరైన ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత రెడ్డి తదితరులు

# ఘనంగా సత్యసాయి శతజయంతి

## పుట్టపర్తిలో మార్మోగిన సాయినామం









**పుట్టపర్తి, నవంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సత్యసాయి నామస్మరణతో పుట్టపర్తి మార్మోగింది. పట్టణ వీధులన్నీ కిటకిటలాడాయి. ప్రశాంతి నిలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. హిల్‌వ్యూ స్టేడియంలో సాంస్కృతిక సంబరాలు అంబరాన్నంటాయి. సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. స్వర్ణరథంపై సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఊరేగించారు. సత్యసాయి స్వర్ణరథం స్టేడియంలోకి వస్తుండగా గాయకుడు మనో తన పాటతో అరవిందు డోలు వాయిద్యంతో సాగింది. గాయకుల పాటకు భక్తులు లీనమై పులకించిపోయారు. శాంతి వేదిక వరకు సాగిన స్వర్ణ రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు ఎగబడ్డారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారాచంద్రబాబునాయుడు, రేవంతరెడ్డితోపాటు దేశవిదేశాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. -మిగతా 2 లో

# ఇబ్బందులకు తావివ్వొద్దు

**ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు ఉండాలి**

- కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోండి
- పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఆదివారం సీఎం పరిశీలిన



**హైదరాబాద్ నవంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 8,9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఆదివారం సీఎం పరిశీలించారు. పోలీసులు, సంబంధిత అధికారులతో ఈ సందర్భంగా ఆయన సమీక్ష నిర్వహించారు. ”తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతారు. -మిగతా 2 లో



# 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్..

- సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నేడు ప్రమాణం
- ముగిసిన గవాయ్ పదవీకాలం


**న్యూఢిల్లీ**
భారత సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. అనంతరం సీజేఐగా బాధ్యత లు చేపట్టనున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హర్యానా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించనున్నారు. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్ తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్ హర్యానా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్ హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ హర్యానా అడ్వకేట్ జనరల్‌గా పని చేశారు. 2018 అక్టోబరు 5న హిమాచల్ -మిగతా 2 లో



# టిమ్స్‌లో వైద్యసేవలు అందేదెప్పుడు..

- తేదీ ప్రకటించి నెలరోజులైనా నిర్లక్ష్యమెందుకు?
- కోతల సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం ఏంటి?
- డేట్లు, డెడ్‌లైన్లు మార్చడం తప్ప చేస్తున్నదేంటి?
- సత్వరమే వైద్యసేవలను అందుబాటులోకి తేవాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
: ‘నెలరోజుల్లో సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవలు ప్రారంభమవుతాయని అక్టోబర్ 23న ప్రకటించిన సీఎం రేవంత్ నిన్నటితో నెల దాటినా పట్టించుకోవడంలేదెందుకు? ఇప్పటికైనా ప్రారంభిస్తారా? ఎప్పటిలాగే దాటేసి మరో తేదీ ప్రకటిస్తారా? కోతల ముఖ్యమంత్రీ.. దీనికి మీ సమాధానం ఏమిటీ?’ అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో గప్పాలు కొట్టడం తప్ప, టిమ్స్ దవాఖానలను -మిగతా 2 లో



# 26న మరో తుఫాన్..

- బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం
- 24గంటల్లో వాయుగుండంగా మారనున్న తీవ్ర అల్పపీడనం
- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**హైదరాబాద్, నవంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మలక్కా జలసంధి దానికి ఆనుకుని ఉన్న అండమాన్‌లో ఏర్పడిన అల్పపీడనం ఆదివారం ఉదయం తీవ్ర అల్పపీడనంగా మారింది. ఈ క్రమంలో సోమవారం పశ్చిమ, ఉత్తర దిశగా కదిలి ఆగ్నేయ బంగాళాఖాతంలో దీనికి ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ మీదుగా వాయుగుండంగా మారే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది పశ్చిమ-ఉత్తర దిశగా మరింత కదులుతూ, రాబోయే 48గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉన్నదని అంచనా వేసింది. -మిగతా 2 లో

# సముద్రంలో తేలియాడే కృత్రిమ ద్వీపం




- చైనాలో ప్రపంచంలోనే మొట్టమొదటి నిర్మాణం
- అణు పేలుళ్లను తట్టుకునేలా రూపకల్పన
- 2028 నాటికి సిద్ధంచేసేలా కసరత్తు

**బీజింగ్**
నూతన ఆవిష్కరణలతో దూసుకుపోతున్న చైనా మరో వినూత్న ప్రయోగానికి నాందిపలికింది. ప్రపంచంలోనే మొట్టమొదటిగా సముద్రంలో తేలియాడే కృత్రిమ ద్వీపం నిర్మాణానికి సిద్ధమైంది. ఈ ద్వీపం అణు పేలుళ్లను తట్టుకునేలా రూపకల్పన చేస్తోంది. సముద్రం మధ్యలో ద్వీపాలు సర్వసాధారణమే. కానీ చైనా డిజైన్ చేసిన ఈ ద్వీపం 125 అడుగుల పొడవు, 279 అడుగుల వెడల్పుతో, 78,000 టన్నుల బరువుతో అత్యంత బలమైన పెను తుపానులను తట్టుకునేవిధంగా నిర్మించనుంది. సముద్రజలాల మట్టానికి 45 మీటర్ల ఎత్తులో ఉండేవిధంగా డిజైన్ చేశారు. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ (ఎస్‌సిఎంపి) నివేదిక ప్రకారం.. అణు విస్ఫోటనాన్ని తట్టుకునేలా ప్రపంచంలోనే మొట్టమొదటి తేలియాడే కృత్రిమ ద్వీపాన్ని చైనా నిర్మిస్తోంది. సెమీ-సబ్‌మెర్సిబుల్ ప్లాట్‌ఫామ్ కలిగి ఉండి, దీర్ఘకాలిక లోతైన సముద్ర -మిగతా 2 లో

# వాయు కాలుష్యంపై ఆగ్రహజ్వాలలు

- బీజేపీ పాలిత ఢిల్లీలో మళ్లీ ప్రజల ఆందోళన..
- పోలీసులపై పెప్పర్ స్ప్రే



**న్యూఢిల్లీ నవంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీజేపీ ట్రిపుల్ ఇంజిన్ సర్కారు పాలిస్తున్న ఢిల్లీలో వాయుకాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో ప్రజలు నిరసనలకు దిగుతున్నారు. ఆదివారం చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారితీసింది. ఆందోళన చేస్తున్న వారిని తొలగించడానికి ప్రయత్నించిన పోలీసులపై కొందరు పెప్పర్ స్ప్రే చల్లడంతో ముగ్గురు నలుగురు గాయపడ్డారు. వారిని రామ్ మనోహర్ -మిగతా 2 లో

# కేంద్ర పాలిత ప్రాంతంగా చండీగఢ్!

- బిల్లుపై ప్రతిపక్షాల ఆగ్రహం
- తుది నిర్ణయం తీసుకోలేదన్న కేంద్ర హెూం శాఖ



**న్యూఢిల్లీ నవంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పంజాబ్, హర్యానా సంయుక్త రాజధాని చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చే రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేంద్రంలో అధికారంలోకి వచ్చిననాటి నుంచి సమాఖ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చిన -మిగతా 2 లో

# 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్..

మొదటి తరువాయి



ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24వ తేదీన సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పని చేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో ఆయన ఉన్నారు. దీంతోపాటు వాక్‌స్వాతంత్ర్యం, అవినీతి, బీహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం వంటి అంశాల్లో ఆయన కీలక తీర్పులను వెలువరించారు.

# టిమ్స్‌లో వైద్యసేవలు అందేదెప్పుడు..

మొదటి తరువాయి



అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మీరు చేస్తున్న కృషి శూన్యం అని ఆదివారం ఎక్స్ వేదికగా విమర్శించారు. టిమ్స్ దవాఖానల విషయంలో రెండేండ్లుగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. డేట్లు, డెడ్‌లైన్లు మార్చడం తప్ప ముఖ్యమంత్రి చేస్తున్నదేమీలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు వైద్యసేవలు అందించే వైద్యశాలలపై లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. నత్తనడకన సా గుతున్న సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ దవాఖానల నిర్మాణ పనుల నిర్వహణలో సర్కారు తీరు చూస్తుంటే నత్త కూడా ఆత్మహత్య చేసుకుంటుందేమోనని ఎద్దేవా చేశారు.

# 26న మరో తుఫాన్..

మొదటి తరువాయి

దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.దీంతోపాటు పలు ప్రాంతాల్లో చలి తీవ్రత కూడా పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నది. గత మూడ్రోజులుగా సింగిల్ డిజిట్‌కు పరిమితమైన ఉష్ణోగ్రతలు.. రెండురోజుల నుంచి స్వల్పంగా పెరిగినట్టు తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, వికారాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల్లో 15 డిగ్రీలలోపు రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు పేర్కొన్నది. అత్యల్పంగా రాత్రి ఉష్ణోగ్రతలు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్‌లో 11.6 డిగ్రీలుగా నమోదైనట్టు వెల్లడించింది.

# వాయు కాలుష్యంపై ఆగ్రహజ్వాలలు

మొదటి తరువాయి



లోహియా దవాఖానకి తరలించారు.అధ్వాన గాలి నాణ్యతను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలని కొందరు పౌరులు ఆదివారం ఇండియా గేట్ వద్ద ఆందోళన చేశారు. అయితే అక్కడ అందోళనకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని పంపించేశారు. దాంతో వారు సీ–హెక్సాగాన్ ప్రాంతానికి వెళ్లి అక్కడ ఉన్న బారికేడ్లను తొలగించడానికి ప్రయత్నించారు. తర్వాత రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తుండగా, వారిని తొలగించడానికి ప్రయత్నించిన పోలీసులపై హఠాత్తుగా పెప్పర్ స్ప్రే చల్లారు. ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఘనంగా సత్యసాయి శతజయంతి

మొదటి తరువాయి

ఉదయం హిల్ వ్యూ స్టేడియంలో ప్రముఖ గాయకుడు మనో, శివమణి సంగీత విభావరితో అలరించారు. అన్నిరాష్ట్రాల సత్యసాయి భక్త బృందాలు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించాయి. సింగర్ మనో పాట పాడుతుండగా.. సత్యసాయి స్వర్ణరథం స్టేడియంలోకి ప్రవేశించింది. దీంతో భక్తుల సాయినామంతో స్టేడియం దద్దరిల్లింది. సాయి రథం ముందు వేదపారాయణం చేస్తూ సాగారు. వేదం, నగర సంకీర్తన, భజన ఒకే వేదికపై ఆధ్యాత్మికత, ఏకత్వాన్ని ప్రతిబింబించాయి. స్వర్ణ రథంపై దివ్యకాంతులతో విరాజిల్లుతున్న సత్యసాయి బాబా దర్శనంతో భక్తులు తన్మయత్వం పొందారు.

**సాయి కుల్వంతులో..**

సత్యసాయి శత జయంతి వేడుకలను ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత సభామండపంలో ఘనంగా నిర్వహించారు. సత్యసాయి మహాసమాధిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు



చేశారు. విద్యార్థుల వేదపఠనం, భక్తి నివేదనం పేరిట భక్తి గీతాల ఆలాపన చేపట్టారు. వేలాది మంది భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ప్రశాంతి నిలయం పూర్తిగా నిండిపోయింది. అందులో చోటులేక బయటే భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది. పుట్టపర్తి వీధులు కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంట్రల్ ట్రస్టు సభ్యులు, సేవాదళ్, జిల్లా అధికార, పోలీసు యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నాయి. దీంతో బాబా శతజయంతి ఉత్సవాలు దిగ్విజయంగా ముగిశాయి. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు నారాయణ సేవతోపాటు పలువురు భక్తులు అన్నదానం చేశారు.

**ఊపిరి పీల్చుకున్న యంత్రాంగం**

ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో జిల్లా యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. వేడుకల మొదటి రోజు నుంచి ప్రముఖులు సందర్శిస్తున్నారు. దీంతో భద్రత కల్పించడం పోలీసు శాఖకు సవాల్‌గా మారింది. కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ నిరంతరం జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ.. గడిపారు.

# ఇబ్బందులకు తావివ్వొద్దు

మొదటి తరువాయి

వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశం ఉంది. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు.పాస్‌లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదు. సమ్మిట్‌కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. శాఖల వారీగా అధికారులకు ఎంట్రీ ఉంటుంది. ఏర్పాట్లను నేను ఎప్పటికప్పుడు పరిశీలిస్తాను. పోలీస్‌లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. పార్కింగ్‌కు ఇబ్బంది రావొద్దు. బందో బస్తుకు వచ్చే పోలీస్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలి. సమ్మిట్‌కు హాజరయ్యే మీడియాకు తగిన ఏర్పాట్లు చేయాలి” అని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న భారత్ స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు.

**2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ**



రాష్ట్ర భవిష్యత్ చిత్రపటాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా, అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ సమ్మిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా రెండు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. తొలిరోజు ప్రభుత్వం సాధించిన విజయాల వివరాలను ప్రదర్శిస్తారు. రెండో రోజు తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఈ ఈవెంట్ కు పారిశ్రామిక వేత్తలు, బడా కంపెనీల ప్రతినిధులు తరలిరానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దేశ విదేశాల నుంచి దాదాపు రెండు వేల మంది ప్రముఖులు హాజరుకానున్నట్టు సర్కార్ అంచనా వేస్తోంది. తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం సమ్మిట్ ముఖ్య ఉద్దేశం. అంతర్జాతీయ స్థాయిలో తన విజన్, పాలసీలను ప్రదర్శించడానికి సమ్మిట్ ముఖ్య వేదిక కానుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో ఏర్పాట్లు సైతం అదే రీతిలో ఉండేలా అన్ని చర్యలు చేపట్టింది.

# సముద్రంలో తేలియాడే కృత్రిమ ద్వీపం

మొదటి తరువాయి

పరిశోధనలకు అనువుగా రూపొందించబడింది. ఇది 2028లో వినియోగంలోకి వస్తుందని భావిస్తున్నారు.

ఎన్నో ప్రత్యేకతలు..

ఈ కృతిమ ద్వీపంలో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. సాధారణ నౌకల కంటే 15 నాట్ల వేగంతో ప్రయాణిస్తుంది. దీనిలో 300 మందికిపైగా నాలుగు నెలలపాటు సకల సౌకర్యాలతొ ఉండొచ్చు. అణుబాంబులతో వచ్చే షాక్ వేవ్‌లను, తుఫాన్లను తట్టుకునేవిదంగా ప్రత్యేకమైన మెటామెటీరియల్స్‌తో ‘శాండ్‌విచ్ బల్క్‌హెడ్’ రూపంలో నిర్మించనున్నారు. దీర్ఘకాలం సముద్రంలో సేవలందించే విధంగా తయారుచేయనున్నారు. ఇది సముద్ర లోతుల్లో దాగి ఉన్న ఖనిజాలను గుర్తించగలదు. సముద్రగర్భంలో దాగి ఉన్న రహస్యాల



గుట్టువిప్పనుంది. సైన్యానికి కమాండ్ సెంటర్‌గా, శత్రు కదలికలను గుర్తించే నిఘా కేంద్రంగా కూడా పని చేయనుంది. ఈ ద్వీపం 2028 నాటికి అందుబాటులోకి వస్తే చైనా బ్లూ ఎకానమీలో, వాతావరణ మార్పుల అధ్యయనంలో , సముద్ర పరిశోధనలో మరింత ముందుకు వెళ్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కేంద్ర పాలిత ప్రాంతంగా చండీగఢ్!

మొదటి తరువాయి

బిజెపి ప్రభుత్వం వివిధ రూపాల్లో రాష్ట్రాల హక్కులను, అధికారాలను గుంజేసుకొని తన గుప్పిట్లో పెట్టుకుంటోంది. అదే క్రమంలో జమ్ముకాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా ముక్కలు చేసి..రాష్ట్ర హోదా హామీ నెరవేర్చకుండా మీనమేషాలంటూ దాటవేస్తోంది. అదే తరహా కుటిల వ్యూహాన్ని ఇప్పుడు ప్రశాంతంగా ఉన్న పంజాబ్‌లోనూ అమల్జేసేందుకు మోడీ సర్కార్ పూనుకుంటోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సర్వత్రా ఆగ్రహావేశాలు పెల్లుబికిన నేపథ్యంలో.. ఆ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకోలేదని, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం లేదని ఆదివారం కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రకటించింది. కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. త్వరలో జరగనున్న శీతాకాల సమావేశాల్లోనే ఈ అంశంపై బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు శనివారం ప్రకటించింది. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్–నికోబార్ దీవులు, దాద్రా–నగర్ హవేలీ, దమణ్–దీవ్ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలో ఉన్నాయి. ఈ అధికారణం పరిధిలోకి చండీగఢ్‌ను తీసుకువచ్చే బిల్లు ఆమోదం పొందితే రాష్ట్రపతికి చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారం ఉంటుంది. దీంతో ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్, అకాలీదళ్ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని పంజాబ్ ముఖ్యమంత్రి, ఆప్ నాయకులు భగవంత్ మాన్ విమర్శించారు. చండీగఢ్ గతంలోనూ, ప్రస్తుతం, భవిష్యత్తులోనూ పంజాబ్‌తో విడదీయరాని భాగమేనని పేర్కొన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పంజాబ్ గుర్తింపుపై కేంద్రం దాడి చేస్తోందని విమర్శించారు. చండీగఢ్ పంజాబ్‌కు చెందినదేనని, దానిని లాక్కోవడానికి చేసే ప్రయత్నాలకు తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయని పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ పేర్కొన్నారు. అకాలీదళ్ నేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ కూడా దీనిని పంజాబ్ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించారు. మొదట ప్రకటించడం, ఆ తరువాత ఆలోచిస్తున్నామనడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇన్‌ఛార్జి (కమ్యూనికేషన్స్) జైరామ్ రమేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ పరిపాలనకు సంబంధించి ఎలాంటి బిల్లును ప్రవేశపెట్టే ఉద్దేశం కేంద్రానికి లేదని కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన కేంద్రప్రభుత్వ చట్టం రూపొందించే ప్రక్రియను సరళీకరించాలన్న ప్రతిపాదన ఇంకా పరిశీలనలో ఉందని పేర్కొంది. 1966లో పంజాబ్ నుంచి హర్యానా విడిపోయిన తర్వాత చండీగఢ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించారు. పంజాబ్, హర్యానాకు అప్పటి నుంచి చండీగఢ్ ఉమ్మడి రాజధానిగా కొనసాగుతోంది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా పాలన నిర్వహిస్తున్నారు.

## ఘనంగా గ్రీన్ మేకర్స్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవం



**ఆమనగల్లు, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గ్రీన్ మేకర్స్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా చెన్నకేశవ కాలనీలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు కలిసి ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్వాడీకి చెందిన సుమారు 60 మంది చిన్నారులకు మధ్యాహ్న భోజనానికి కావలసిన ప్లేట్లు పంపిణీ చేశారు.గత 15 సంవత్సరాలుగా అసోసియేషన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి 10 లక్షల రూపాయలకుపైగా ఖర్చు చేసి అవసరమైన సామాగ్రి అందజేయడమే కాకుండా, వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అధ్యక్షులు సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు సురేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, లక్ష్మణ్, అలివేలు, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో శివాజీ మహారాజ్ విగ్రహానికి భూమి పూజ



**మిర్యాలగూడ, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మిర్యాలగూడ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈరోజు హిందు వాహిని ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు భూమి పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు వాహిని యువత, ధార్మిక సంఘాలు, అలాగే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొని భూమి పూజను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మదన్ మోహన్, జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్ నాయక్, మామిడి సత్యనారాయణ, బనావత్ రతన్ సింగ్ నాయక్, దైద రవి, నంద, మనీలాల్ నాయక్, బంటు శ్రీను, శ్రీకాంత్, కూరాకుల రవీంద్రనాథ్, మురళి, విజయ్ నాయక్ తదితరులు హాజరై కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు.

## ఎర్రారంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ



**దేవరకొండ నవంబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా,గుండ్లపల్లి మండలం ఎర్రారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారంఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి లక్ష్మయ్య ,అక్రమ్ ,షకీల్ బాబా, షఫీ ,ఇద్దయ్య, రషీద్, గోరేటి సాయికుమార్ ,సన, ఉల్లా అబ్దుల్ జాంగిర్, రాము, రియాజ్ ,అజిత్, గ్రామ మహిళ సంఘం సభ్యులు వివోఏ వాణి, పంచాయతి కార్యదర్శి హరి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోటపల్లిలో 400 బాటిళ్ల దేశీ మద్యం పట్టివేత



**పెద్దపల్లి,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్‌ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా తరలిస్తున్న 400 బాటిళ్ల దేశీ మద్యం పట్టుబడింది. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.24,000గా అంచనా వేసినట్లు ఎస్‌ఐ రాజేందర్ తెలిపారు.ఈ ఘటనలో మహారాష్ట్ర సిరొంచకు చెందిన సంజీవ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్‌ఐ రాజేందర్ స్పష్టం చేశారు.

## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**గోపాల్పేట నవంబర్ 23( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గోపాల్పేట మండలం చెన్నూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతున్నదని, ప్రతి అర్హుడికి ?5 లక్షల సాయంతో పక్కా ఇళ్లు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 8 మంది లబ్ధిదారులు బిసి రెడ్డి, కావలి రాజు, మాధవి, హసీనా బేగం, దుధ్యా, గోపాల్, మంగమ్మ, సునీత గృహప్రవేశం జరుపుకున్నారు.కాంగ్రెస్ నాయకులు సత్యశీలారెడ్డి, పర్వతాలు, శ్రీనివాసులు చారి, రాజవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిండి లో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ



**దేవరకొండ నవంబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా,డిండి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాల మేరకు డిండి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామ మహిళ సంఘం సభ్యులు వి ఓ ఏ మణెమ్మ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాణ్యమైన అందమైన చీరలను మహిళలకు అందిస్తుందని గర్వాంగా చెప్పుకుంటున్నారు మహిళలు ప్రతి రంగాంలో ముందుటున్నారని ప్రజా ప్రభుత్వలలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఒక గ్రామంలోనే అభివృద్ధి చెందాలన్నా ఒక రాష్ట్రంలో ఒక దేశంలో అభివృద్ధి చెందాలన్న మహిళలది పాత్ర ఎంతో ఉంటుదనిన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది సోనీ, విఓఏ జ్యోతి, ఫరీదా భేగం, మహిళ సంఘం లీడర్ ఎల్లమ్మ, గ్రామ మహిళలు వెంకటమ్మ, సైదమ్మ, ఈశ్వరమ్మ, సాలమ్మ, తిరుపతమ్మ, అంజమ్మ, చంద్రకళ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సుచిత్ర ఎక్స్ రోడ్స్ ఫ్లైఓవర్ పనులు వేగవంతం




**జీడిమెట్ల, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర ఎక్స్ రోడ్స్ వద్ద మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో సుచిత్ర మేడ్చల్ వరకు శాంక్షన్ అయి నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులు నిరవధికంగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పనులు వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌తో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడగా, ఆయన వెంటనే కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సంప్రదించారు. ఫ్లైఓవర్ పనుల ఆలస్యంతో ప్రజలు ప్రతిరోజూ జాతీయ రహదారిపై ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు, ఇబ్బందులను వివరించారు.తదుపరి, నితిన్ గడ్కరీ మరియు ఈటల రాజేందర్ కలిసి ఎన్‌హెచ్ హైవే అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి సుచిత్ర మేడ్చల్ హైవే రోడ్, ఫ్లైఓవర్ పనులను తక్షణమే వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎం.పి తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కట్టుబడి, ప్రతి అభివృద్ధి పనిని వేగంగా పూర్తిచేయించేందుకు కృషి చేస్తామని మెట్రో సాధన సమితి సభ్యులకు హామీ ఇచ్చిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి అన్నారు.

## అన్వర్ శిక్షణలో మెరిసిన షాద్‌నగర్ చిన్నారులు




**షాద్‌నగర్, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన కొరియోగ్రాఫర్ అన్వర్ మరోసారి తన ప్రతిభను రుజువు చేశారు. ఆయన శిక్షణలో తీర్చిదిద్దుకున్న చిన్నారులు అల్లరి నరేష్ నటించిన 'రైల్వే కాలనీ' చిత్రంలో చిల్డ్రన్ ఆర్టిస్టులుగా అద్భుతంగా నటించి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రతి పాత్రలో పసితనపు నిజాయితీ, సహజత్వం స్పష్టంగా ప్రతిబింబించిందని దర్శకులు, సిబ్బంది ప్రశంసలు కురిపించారు.పిల్లలు ఒక పెద్ద సినీ ప్రాజెక్ట్‌లో భాగమై తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం గర్వకారణమని అన్వర్ పేర్కొన్నారు. శ్రమ, క్రమశిక్షణ ఉంటే చిన్నారులు కూడా గొప్ప అవకాశాలను అందుకోగలరన్న ఉదాహరణ ఇదేనని ఆయన స్పష్టం చేశారు. తన శిష్యులు ఒక్కో అడుగు ముందుకు వేస్తూ ఎదుగుతున్న తీరు చూసి హృదయం ఆనందంతో నిండిపోతోందని అన్నారు.భవిష్యత్తులో పిల్లలకు మరిన్ని మంచి అవకాశాలు రాబోతున్నాయని, స్థానిక ప్రతిభను పెద్ద తెరపైకి తీసుకురావడమే తన లక్ష్యమని అన్వర్ వెల్లడించారు. చిన్నారుల ప్రతిభ వెలుగొందడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సన్నివేశాలలో నటించి ప్రజల ఆదరాభిమానాలను గెలుచుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.

## మిర్యాలగూడలో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట భూమిపూజ



**మిర్యాలగూడ, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మిర్యాలగూడ పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కీర్తి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచేలా విగ్రహాన్ని ప్రతిష్టించడం అభినందనీయం అన్నారు. సనాతన ధర్మం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతిఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొని శివాజీ మహారాజ్ వీరత్వాన్ని స్మరించారు.

## ఉదయ్‌నగర్‌లో 'సంఘ శతాబ్ది' గృహ సంపర్క్ కార్యక్రమం



**ఆమనగల్లు, నవంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న 'సంఘ శతాబ్ది' ఉత్సవాల భాగంగా ఈరోజు ఆమనగల్లు ఉదయ్‌నగర్ కాలనీలో సమగ్ర గృహ సంపర్క్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల ప్రయాణం, సంస్థ చేసిన సేవా కార్యక్రమాలు, సమాజంలో కలిగించిన మార్పులు గురించి పరిచయం చేశారు. కార్యక్రమంలో చెక్కల లక్ష్మణ్, తల్లోజు శ్రీను, శివ, రామ్ చరణ్, ప్రణీత్, యశ్వంత్‌తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహేశ్వరం డిసిపిగా కె. నారాయణ రెడ్డి.

**మహేశ్వరం, నవంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం డీసీపీగా కె. నారాయణరెడ్డి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డీసీపీగా పని చేసిన సునీత రెడ్డి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో శనివారం మహేశ్వరం డీసీపీగా కె. నారాయణరెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

**కద్దాల్, నవంబర్ 23 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు కద్దాల్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ శ్రేణులు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కద్దాల మండల కేంద్రములో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అభిమానుల కోలాహలం మధ్య ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి



జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వృద్ధులకు నియోజకవర్గ వ్యాప్తంగా దుప్పట్లను పంపిణీ చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్పుల దశరథ్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీ రమేష్, ఉప సర్పంచులు రామక్రిష్ణ, పాండు, ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమండ్ల రాము, వీరేంద్ర, వీరేశ్, సాయి, నాయకులు లాయక్ అలీ, అమృతం పాండు, మంగళపల్లి నరసింహ, బుచ్చి బాబు, దాసు, పాండు, దాసు, సురేష్, శ్రీకాంత్, మహేశ్, వంశీ, సాయి, శ్రీను మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్

**తిమ్మాపూర్, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామమంతా శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగి భక్తి తరంగాలతో నిండిపోయింది. గత రెండు రోజులుగా వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని, గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి మార్గనిర్దేశంలో వేదపండితులు మంత్రోచ్చారణలతో హోమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ హరి హర పుత్ర ధర్మశాస్తా అయ్యప్ప స్వామితో పాటు గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవతల విగ్రహ ప్రతిష్టలు, శిఖరధ్వజారోహణ, మహాకుంభాభిషేకం కన్నుల పండుగగా జరిగాయి. ఆదివారం ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనం, పాపితా దేవతా పూజలు, బ్రహ్మశిల సంస్కారం, రత్నన్యాస, బీజన్యాస తదితర శాస్త్రోక్త కర్మలు నిర్వహించగా, మకరలగ్న శుభముహూర్తంలో ఉదయం 10.20 గంటలకు జగద్గురు శంకరాచార్య హంపి



విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసం, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పములను ఘనంగా చేపట్టారు. సాయంత్రం మహా పడిపూజతో మహోత్సవం ముగిసింది. ఈ వేడుకలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి దేవాలయ ప్రాంగణం కిక్కిరిసింది. వేలాదిగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములు, భక్తులు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలు, ఆశీస్సులు పొందారు. భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులపాటు అన్నప్రసాద వితరణ నిర్వహించి మహోత్సవానికి విశిష్టతను చేకూర్చింది.

# బహదూర్పల్లిలో ఫ్రీ మెడికల్ క్యాంపు




**దుండిగల్, నవంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లి డబుల్ బెడ్రూం సముదాయంలో ఏబి హాస్పిటల్, నిత్య సాయి చారిటబుల్ వారి సౌజన్యంతో ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తాజా మాజీ వైస్ చైర్మన్ పద్మా రావు, మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్ రావు, మునిసిపల్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, దుండిగల్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, అలాగే వైద్యులు డాక్టర్ రఘు, హేమా రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వంగూరులో మహిళలకు చీరల పంపిణీ




**వంగూరు, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వంగూరు మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్వయంగా మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా వంగూరు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాధమోని రమేష్ గౌడ్, జిల్లా నాయకులు అల్వాల్ రెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు నర్మదా, సంగల సభ్యులు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు క్యామా మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాఫూర్, పార్టీ నాయకులు కృష్ణ రెడ్డి, శివ, శేఖర్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్‌లో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**అమ్రాబాద్, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీకృష్ణ దేవాలయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సిబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ స్వయంగా పాల్గొని భక్తులకు ఆశీస్సులు అందించారు. ఈ మహోత్సవంలో మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ శంభు శోభ, జిల్లా కార్యదర్శి రేనయ్య, కట్ట శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు, దేవస్థాన కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి విద్యార్థులకు విహార యాత్ర






**అమ్రాబాద్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

అచ్చంపేట ఆర్టీసీ డిపో నుండి రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో వనవాసి కళ్యాణ పరిషత్, శ్రీ మల్లికార్జున ఆవాస విద్యాలయం ఆదివాసి విద్యార్థులకు ఒకరోజు విహార యాత్రను ఏర్పాటు చేశారు. విద్యార్థులు సింగోటం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, సోమశిల కృష్ణానది పరివార ప్రాంతాలను దర్శించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సొసైటీ తరపున 16,000 రూపాయలు అందించగా, డాక్టర్ హేమలత 5,000 రూపాయలు ప్రత్యేకంగా అందజేశారు. వారికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ మురళి దుర్గాప్రసాద్, సిబ్బంది ఆర్.ఎస్. నారాయణ, శేఖర్, వెంకటేష్, వనవాసి పరిషత్ సభ్యులు కేతేపల్లి వెంకటేష్ స్వామి, గట్టు అశోక్ రెడ్డి, కోట భాస్కర్, రక్షిత మహిళా సొసైటీ సభ్యులు జయమ్మ, రాధిక, అంజలి తదితరులు పాల్గొని కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు.

# ఎలిగేడు మండలంలో సూచనప్రాయంగా కొత్త సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు!

**ఎలిగేడు, నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




ఎలిగేడు మండల పరిధిలోని 12 గ్రామపంచాయతీలకు కొత్తగా కేటాయించిన సర్పంచ్ రిజర్వేషన్లు సూచనప్రాయంగా వెలువడిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎలిగేడు గ్రామానికి ఎస్సీ జనరల్, లాలపల్లి గ్రామానికి సాధారణ జనరల్, సుల్తాన్‌పూర్‌కు ఎస్సీ జనరల్, బురహాణ్మియపేట, శివపల్లి, ముప్పిరితోట గ్రామాలకు సాధారణ మహిళా రిజర్వేషన్ కేటాయించబడింది. నర్సాపూర్, రాములపల్లి గ్రామాలకు సాధారణ జనరల్ రిజర్వేషన్ లభించింది. ర్యాకల్దేవ్‌పల్లి గ్రామానికి ఎస్సీ మహిళా రిజర్వేషన్, లోకపేట, ధూళికట్ట గ్రామాలకు బీసీ జనరల్ రిజర్వేషన్, నారాయణపల్లి గ్రామానికి బీసీ మహిళా రిజర్వేషన్ కేటాయించబడినట్లు సమాచారం.

# పురాతన శివాలయానికి పునర్జీవం – ప్రణవ్ హామీ



**హుజురాబాద్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుజురాబాద్ మండల పరిధిలోని కాట్రపల్లి గ్రామంలో గల అతి పురాతన శివాలయాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆలయ చరిత్ర, ప్రస్తుత పరిస్థితిని వివరించి పునర్నిర్మాణానికి సహకరించాలని కోరారు. దీనిపై ప్రణవ్ సానుకూలంగా స్పందిస్తూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తదుపరి హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో మహిమాన్వితమైన పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ, శిఖర యంత్ర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, గ్రామాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక పునరుజ్జీవనానికి కృషి చేస్తామని తెలిపారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల విడుదలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

**హుస్నాబాద్ నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుస్నాబాద్ డివిజన్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పించారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి వారితో సానుకూలంగా మాట్లాడి, సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు అందేలా కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు మల్కిరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు జిపిఎఫ్, టి.జి.ఎల్.ఐ.సి, జిఐఎస్, ఎన్‌క్యాష్మెంట్, గ్రాట్యూటీ, కమిషన్లు, పిఆర్‌సి ఏరియర్స్ వంటి బకాయిలు అందకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పెళ్లిళ్లు, ఆరోగ్య సమస్యలు, గృహ నిర్మాణాల కోసం అవసరమైన నిధులు అందక మానసిక వేదనకు గురవుతున్నారని, కొందరు డబ్బులు రాక మరణించారని తెలిపారు. ఈ వినతి సమర్పణలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్ బ్రహ్మానందరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చీకోటి జగన్మోహన్, కోశాధికారి సిద్ధిరాములు, సహాయ కార్యదర్శి కుమార్, జిల్లా బాధ్యులు కిషన్ నాయక్, వెంకట్రాంరెడ్డి, కోటి చింతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక బలోపేతానికి 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ



**రంగారెడ్డి, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని, ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళలకు చీరల పంపిణీకి శ్రీకారం చుట్టామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరలు పంపిణీ చేస్తూ మొత్తం కోటి చీరలను అందజేస్తున్నామని వివరించారు.మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారాల్లో ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని తెలిపారు. అదనంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సుల కేటాయింపు, వరి కొనుగోలు కేంద్రాల నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని తెలిపారు.తదుపరి మంత్రి శ్రీధర్ బాబు జిల్లాలోని మహిళా సమాఖ్య సంఘాలకు చెందిన సభ్యులకు చీరలను లాంఛనంగా పంపిణీ చేశారు. జీవన్ జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి రూ.634.68 కోట్ల చెక్కును కూడా ఈ సందర్భంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్ అండ్ బి ఛైర్మన్ మాల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఈనెల 30న జిల్లా స్థాయి చదరంగం పోటీలు



**ఎలిగేడు, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పెద్దపెల్లి జిల్లా స్థాయి అండర్ 15 చదరంగం పోటీలు ఈనెల 30న కీర్తిశేషులు మంతెన అరుణ స్మారకార్థం మంతెన సత్యనారాయణ ఆధ్వర్యంలో అమర్చంద్ కళ్యాణమండపం(రిక్రిషన్ క్లబ్ )నిర్వహించబడతాయని పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షులు గడ్డల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తిగల క్రీడాకారులు 100 రూపాయల ఎంట్రీ ఫీజు తో ఉదయం 9 గంటలకు పేరు నమోదు చేసుకోవాలని క్రీడాకారులకు ఉచిత భోజనము మరియు మొదట గెలిచిన 8 మందికి నగదు బహుమతి తో పాటు అండర్ 9 అండర్ 11 క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు ఉంటాయని ఆయన తెలిపారు. చెస్ బోర్డులు పావులు వెంట తీసుకురావాలని, ఆయన కోరారు.వివరాలకు 9515342207 సెల్ నంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థిని




**ఎలిగేడు, నవంబర్ 23( (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్వేత శ్రీ 69వ రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్. అండర్ 17 బాలికల విభాగంలో ఖోఖో పోటీలకు ఎంపికైంది.ఇటీవల మెట్పల్లి మండలం వెల్లుల్లలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన శ్వేత శ్రీ, ఈ నెల 23 నుంచి 25 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొననుంది. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ శ్వేత శ్రీని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్




**కరీంనగర్, నవంబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ భగత్‌నగర్‌లోని విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా చదరంగ సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో వివరించారు.టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా జిల్లా చదరంగ సమాఖ్య వ్యవస్థాపకులు కేవీ ఆనంద్, రాచకొండ సత్యనారాయణ, మంచిర్యాల్ చెస్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ ఆకుల రవీందర్, భరోసా స్వచ్ఛంద సంస్థ నాగరాజు, శ్రీ చైతన్య ఫార్మసీ ప్రిన్సిపల్ రామ్ నరసింహారెడ్డి, కనకయ్య తదితరులు హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా కేవీ ఆనంద్‌ను శాలువాతో సత్కరించారు.అతిథులు మాట్లాడుతూ చెస్ మేధో సంబంధమైన క్రీడ అని, కరీంనగర్ జిల్లాలో చిన్నారులు ఈ క్రీడలో ముందుండాలని ఆకాంక్షించారు. నిర్వాహకుల కృషిని అభినందించారు.నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుండి సుమారు 50 మంది చిన్నారులు పాల్గొన్నారని తెలిపారు. స్విస్ లీగ్ పద్ధతిలో అండర్ 15, 13, 11, 9, 7 కేటగిరీలకు పోటీలు నిర్వహించారని వివరించారు. ఈ టోర్నమెంట్‌కు చీఫ్ ఆర్బిటర్‌గా కొప్పర్తి శివయ్య వ్యవహరించారు.

## ఘనంగా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ 58వ జన్మదిన వేడుకలు



**తెల్కపల్లి నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ 58వ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు తెల్కపల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఫిట్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి తోకల విష్ణువర్ధన్ యాదవ్ మాట్లాడుతూ, గురుకుల కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ ఎనలేని సేవలు అందించి పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారని కొనియాడారు. పేదరికాన్ని తరిమికొట్టేందుకు ఆయన నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు.రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం ఉద్యోగ జీవితాన్ని వదిలి రాజకీయ రంగంలోకి ప్రవేశించి, ప్రజలను చైతన్యం చేస్తూ పేదరికాన్ని నిర్మూలించి శ్రీమంతుడిని చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జ్ఞానయోధుడైన డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషకరమని అన్నారు.ఈ వేడుకలో ప్రవీణ్ కుమార్ అభిమానులు మిద్దె ధర్మరాజ్, మంతటి ఆనంద్, రామస్వామి, భరత్ మల్లేష్, సంపత్ కుమార్, శివ, వీరస్వామి, భారీగారి పరమేశ్వర్, మల్లేష్, ఆంజనేయులు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## 26న సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవం



**కరీంనగర్ నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సుబ్రహ్మణ్య స్వామి జన్మదినం సందర్భంగా ఈ నెల 26 బుధవారం రోజున కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో ఉమాసుతుడైన వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్ తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, హారతి పూజలు జరుగుతాయి. అనంతరం ఉదయం 10 గంటలకు స్వామి వారల కల్యాణోత్సవం వైభవంగా జరగనుంది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారల కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## ఆంజనేయ స్వామివారిని దర్శించిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట మండల పరిధిలోని దర్శన్ గడ్డ తండాలో ఆంజనేయ స్వామివారిని దర్శించిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, దేవాలయ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను గ్రామ ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, నియోజకవర్గానికి ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. గుడి నిర్మాణంతో పాటు గ్రామం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. తమ వంతు సహాయంగా ఐదు లక్షలు అందజేయడం జరిగిందని, గ్రామ ప్రజలు కూడా ఐదు లక్షలు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మరిన్ని నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తామని, దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రామనాథం, ఆంజనేయ స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ భవన శంకుస్థాపన



**అచ్చంపేట,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ భవన మొదటి అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని, సొంత నిధులతో రూ.25 లక్షలు కేటాయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో బాబు జగ్జీవన్ రావుకు ప్రత్యేక గౌరవం లభించిందని, దళిత –బహుజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. బాబు జగ్జీవన్ రావ్ ప్రజల మనిషి, అన్ని వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని శంకుస్థాపన వేడుకకు విశిష్టతను చేకూర్చారు.

# తెలంగాణలోనే ప్రథమంగా పండుగ కానుకలు ఇచ్చింది కేసీఆర్

## గంగుల కమలాకర్



**కరీంనగర్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరంలోని స్వశక్తి మహిళా భవన్ సమావేశ మందిరంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన కమలాకర్‌కు మహిళలు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రంలోనే పండుగ కానుకలను అందించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీరలు, రంజాన్ పండుగకు ముస్లింలకు బట్టలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులకు బట్టలు పంపిణీ చేసి అన్ని మతాల ప్రజలు పండుగలను ఘనంగా జరుపుకునేలా చేసిన విషయాన్ని వివరించారు.నిరుపేదలు కొత్త బట్టలు కొనలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, వారికోసం పండుగ కానుకలను అందించే కార్యక్రమాన్ని కేసీఆర్ ప్రారంభించారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించడం సంతోషదాయకమని అన్నారు. తోబుట్టువుకు సారె పెట్టిన విధంగా భావిస్తున్నామని, ప్రజల కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపెల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ గౌడ్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తిరుపతి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి జే. రవికుమార్, ఏపిఎంలు భువనచంద్ర, రామ్మోహన్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బీఆర్ఎస్ నాయకులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మిడిదొడ్డి నవీన్, రెండు మండలాలకు చెందిన మహిళలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాజ్ ఠాకూర్‌కు మరో గౌరవ కిరీటం



**రామగుండం నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజల ముద్దు పేరు "భాయ్" ప్రజా సేవనే పరమోద్దేశంగా తీసుకుని, ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలతో మమేకమయ్యే నాయకుడిగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక గుర్తింపు పొందారు.కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆయన ప్రజానుకూల నాయకత్వాన్ని గుర్తించి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమించడం ద్వారా విశ్వాసాన్ని మరోసారి చాటిచెప్పింది.సామాన్య కార్యకర్తల శ్రమను గౌరవించి, వారిని ఎదుగుదలకు నడిపించే అరుదైన గుణం రాజ్ ఠాకూర్ ప్రత్యేకత. ఆయన నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# మానేరు చెక్ డ్యామ్ కూల్చివేతపై విచారణకు బిజెపి జిల్లా అధ్యక్షుడు డిమాండ్



**జమ్మికుంట,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జమ్మికుంట మండలంలోని గుంపుల శంభునపల్లి వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ కూల్చివేతపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజాలను నిగ్గుతేల్చాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. నాసిరకం కాంట్రాక్ట్ పనుల వల్ల కూలిందా, లేక ఇసుక మాఫియా కుట్ర పన్నిందా అన్న అంశంపై నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు శాఖలు తక్షణం రంగంలోకి దిగాలని కోరారు.ఆదివారం చెక్ డ్యామ్ వద్ద పరిశీలన చేసిన ఆయన, ప్రారంభానికి ముందు డ్యామ్ కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకమైందని, వేల ఎకరాలకు సాగునీరు నిలిచిపోయి పంటల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని అన్నారు. కాంట్రాక్టర్ తప్పిదం తేలితే బ్లాక్‌లిస్టింగ్‌తో పాటు పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని, ఇసుక మాఫియా అరాచకాలపై కఠిన విచారణ సాగించాలని డిమాండ్ చేశారు. చెక్ డ్యామ్ పునర్నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మింఢ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొన్నగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి శతజయంతి సందర్భంగా అన్నప్రసాద వితరణ




**కరీంనగర్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన మరియు సత్యసాయి సేవా సమితి కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సివిల్ హాస్పిటల్ ఆవరణలో 200 మందికి, కరీంనగర్ బస్టాండ్ ఆవరణలో 500 మందికి ఉచితంగా అన్నప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయి బాబా విద్య, వైద్యం, ఆహారం, త్రాగునీరు వంటి సేవలను పేద ప్రజలకు అందించారని, ఎల్లప్పుడూ సమాజహితం కోసం పరితపించారని కొనియాడారు. ఆయన ఆరంభించిన సేవా కార్యక్రమాలను సత్యసాయి సేవా సంస్థలు కొనసాగించడం గొప్ప విషయమని అన్నారు.కార్యక్రమంలో దాత ఏడె. పూర్ణిమ, డా. గంగాధర్, బోనగిరి శ్రీధర్ రావు పద్మాలత, క్లబ్ కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, లయన్ చిలుపూరి రాములు, లయన్ అలిశెట్టి శ్రీనివాస్, లయన్ ఉదారం వెంకటస్వామి, లయన్ వూట్ల దేవయ్య, లయన్ లేడీ ననువాల హరిప్రియతో పాటు సత్యసాయి సేవా సమితి సభ్యులు కృష్ణమూర్తి, కైలాసం, రమేష్, వరుణ్, కృష్ణ, శ్రీనివాస్ రావు, కరుణాకర్, రంజిత్, నరేష్, కనుకయ్య, సంజీవ రెడ్డి, రామరాజు, రాజేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సాయి అశ్రీత్ తదితరులు పాల్గొన్నారు.

# 7 రోజుల పసికందు విక్రయ యత్నం భగ్నం



**కరీంనగర్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేవలం 7 రోజుల వయసున్న పసికందును రూ.5 లక్షలకు విక్రయించేందుకు ప్రయత్నించిన ముఠాను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు.వైజాగ్‌కు చెందిన శీలం సాయిశ్రీ (22) భర్తతో విభేధాల కారణంగా పేదరికంలో చిక్కుకుని, మధ్యవర్తుల ప్రలోభాలకు లోనై బిడ్డను అమ్మకానికి ఒప్పుకుంది. హీనా, అభినవ్ సహకారంతో పల్లవి, భవాని అనే బ్రోకర్ల ద్వారా కరీంనగర్‌లో ఒప్పందం కుదుర్చుకున్నారు.నవంబర్ 20న కారులో బిడ్డను కొనుగోలుదారులకు చూపించగా, అనుమానాస్పదంగా వ్యవహరించడాన్ని గమనించిన ఆటో డ్రైవర్ 'డయల్ 100'కు సమాచారం ఇచ్చాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు కిసాన్ నగర్ వద్ద దాడి చేసి, బిడ్డను రక్షించి, రూ.5 లక్షలు నగదు, కారును స్వాధీనం చేసుకున్నారు.తల్లి సాయిశ్రీతో పాటు మధ్యవర్తులు హీనా, అభినవ్, భవాని, డ్రైవర్ అశోక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సరస్వతీ శిశు మందిర్‌లో అవగాహన కార్యక్రమం




**కరీంనగర్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో పదవ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఆచార్యులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా. చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల సహకారం, సంస్కారం, నిజాయితీ, ఆత్మవిశ్వాసం ప్రాముఖ్యతను వివరించారు.అతిథి ఎలగందుల సత్యనారాయణ శిశుమందిరాల పాత్ర, జాతీయ స్ఫూర్తి, సర్వాంగీణ వికాసం గురించి మాట్లాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో రామ్మోహన్, కొత్తూరి ముకుందం, గీకురు శ్రీనివాస్, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి, కార్యదర్శి కోల అన్నారెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

# ఎన్సిసి డే సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కల నాటకం



**కరీంనగర్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎన్సిసి డే సందర్భంగా స్థానిక పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధన్గర్ వాడి ఎన్సిసి క్యాడేట్స్ తమ వంతు బాధ్యతగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి. ప్రమోద, ఎన్సిసి అధికారి వీ. రాజేష్, ఆర్మీ స్టాఫ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి రాజేష్ మాట్లాడుతూ ప్రతి క్యాడెట్ ప్రతి సంవత్సరం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు.మొక్కలు నాటడం వల్ల పర్యావరణం మెరుగై భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం లభిస్తుందని, ఇకపై ప్రతి ఎన్సిసి విద్యార్థి ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాల్సిన బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు.

# క్రమశిక్షణ, ఐక్యతకు మారుపేరు ఎన్‌సిసి




**కరీంనగర్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎన్‌సిసి దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్‌సిసి శిక్షణ యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ దేశానికి ద్వితీయ శ్రేణి యువ సైనిక దళంగా నిలుస్తుందని అన్నారు. 1948లో ప్రారంభమైన ఎన్‌సిసి ద్వారా నేడు 14 లక్షలకుపైగా యువతీయువకులు సైనిక శిక్షణ పొందుతున్నారని తెలిపారు.కెప్టెన్ రేళ్ల సంజీవ్ మాట్లాడుతూ ఎన్‌సిసి శిక్షణను ప్రతి విద్యార్థికి తప్పనిసరి చేస్తే యువశక్తి దేశాభివృద్ధికి మరింత దోహదపడుతుందని, శిక్షణ పొందిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు లభిస్తాయని పేర్కొన్నారు.77వ ఎన్‌సిసి దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవలు అందించిన డాక్టర్ మధుసూదన్ రెడ్డి, కెప్టెన్ రేళ్ల సంజీవ్‌లను శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ డి. తిరుపతి రెడ్డి, కార్యదర్శి జి. చంద్రశేఖర్, ఇతర సభ్యులు, ఎన్సిసి కెడెట్లు పాల్గొన్నారు.

# ఉర్కొండ ఎస్సై వివాహవేడుకలో పాల్గొన్న ఎంపీడీవో తాహసిల్దార్

**మిడ్జిల్, నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలంలో ఉర్కొండ ఎస్సై కృష్ణ దేవ వారి వివాహవేడుకలో పాల్గోని వధూవరులను ఆశీర్వదించిన ఉర్కొండ ,ఎంపీడీవో కృష్ణయ్య, మండల తాసిల్దార్ ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## వీఆర్వోలు - వీఆర్ఏల పునర్నియామకంపై ఉద్యోగుల కృతజ్ఞతలు



**కరీంనగర్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గత ప్రభుత్వం అవినీతి ఆరోపణలతో రెవెన్యూ వీఆర్వో వ్యవస్థను రద్దు చేయడం ఉద్యోగుల్లో తీవ్ర నిరాశను కలిగించింది. వివిధ శాఖలకు బదిలీలు జరగడంతో వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడింది.అలాంటి పరిస్థితుల్లో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వోలు, వీఆర్ఏల సేవలను గుర్తించి మళ్లీ గ్రామ పరిపాలన అధికారులుగా నియమించడం ఉద్యోగుల్లో నూతన ఆశను కలిగించింది. ఈ నిర్ణయానికి ఉద్యోగులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అయితే, రెవెన్యూ శాఖలో పనిచేసిన సర్వీసును పదోన్నతుల విషయంలో పరిగణలోకి తీసుకోవడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గత సేవలను న్యాయబద్ధంగా లెక్కించాలని విజ్ఞప్తి చేశారు.టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, "మీ ఆవేదనలో న్యాయం ఉంది. గత సర్వీసును పరిగణలోకి తీసుకుని పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను" అని హామీ ఇచ్చారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో గత సేవా కాలాన్ని లెక్కించడం, పదోన్నతుల విషయంలో న్యాయం చేయడం, 60-40 జీవోను సవరించి 50-50 జీవో తీసుకురావడం ఉన్నాయి.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగం లక్ష్మణ్ రావు, ఇతర నాయకులు, గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దూర విద్యా కేంద్రం తరగతుల ప్రారంభం



**హుస్నాబాద్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ దూర విద్యా కేంద్రం తరగతులు ప్రారంభమయ్యాయి. ఈరోజు అడ్మిషన్ పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్, ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ, ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తరగతులు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ఆదివారం తరగతులతో పాటు రెగ్యులర్ క్లాసులకు కూడా హాజరై మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. పని చేస్తూ చదువుకునే విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దూర విద్యా కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ వడ్నాల చంద్రమౌళి, జూనియర్ అసిస్టెంట్ అందె సదానందం, కంప్యూటర్ ఫ్యాకల్టీ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుంపుల గ్రామంలో చెక్ డ్యామ్ కూల్చివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామ పరిధిలో మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్ అనుమానాస్పద పరిస్థితుల్లో కూలిపోయిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మానేరు నదిపై 23 చెక్ డ్యాంలు నిర్మించిందని, వాటిలో గుంపుల శమ్మునిపల్లె గ్రామాల మధ్య నిర్మించిన ఈ చెక్ డ్యామ్ వేలాది మంది రైతులకు ఆశాధారంగా నిలిచిందని పేర్కొన్నారు.కాని కొంతమంది స్వార్థపరులు, ఇసుక మాఫియా ప్రయోజనాల కోసం దురుద్దేశపూర్వకంగా చెక్ డ్యామ్‌ను పేల్చివేసినట్లు స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నీచమైన పనికి పాల్పడిన వారిని ప్రభుత్వం వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వేలాది ప్రజలకు మేలు చేసే ఈ చెక్ డ్యామ్‌ను ఆలస్యం లేకుండా పునర్నిర్మించాలని, రైతుల ఆశలు, అవసరాలను ముందుగానే గుర్తించి జీవనాడిగా మారిన ఈ చెక్ డ్యామ్‌ను తిరిగి నిర్మించాలని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంపత్, మాజీ సర్పంచ్ ఎల్ల స్వామి, మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, సదాశివరెడ్డి, సురేష్, శ్రీనివాస్, పరశురాములు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పోక్సో కేసుల్లో 60 రోజుల్లో ఛార్జ్ షీట్ తప్పనిసరి

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం




**కరీంనగర్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నవంబర్ నెల నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శాంతి భద్రతల పరిరక్షణ, పెండింగ్ కేసుల పరిష్కారం, రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి నిర్మూలన, రౌడీ షీటర్లపై నిఘా, సైబర్ నేరాల అవగాహన వంటి అంశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.పోక్సో కేసుల్లో నివేదిక వచ్చిన తేదీ నుండి 60 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్ కేసులను తగ్గించుకోవడానికి దాచిపెట్టే విధానాన్ని సహించేది లేదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించి, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని సూచించారు.గంజాయి మరియు మాదకద్రవ్యాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల నుండి బయటకు వచ్చే మందులపై నిఘా ఉంచాలని ఆదేశించారు. దొంగతనాలు, మొబైల్ రికవరీలో శాతం పెంచాలని, హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం తప్పనిసరిగా చేరేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.రౌడీ షీటర్లపై ప్రతి నెలా 10, 20 తేదీల్లో తనిఖీలు జరపాలని, నాన్ బెయిలబుల్ వారెంట్లను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అక్రమ ఇసుక, రేషన్ బియ్యం రవాణాపై ఉక్కుపాదం మోపాలని, జూదం ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సైబర్ నేరాల నివారణకు '1930' హెల్ప్‌లైన్, 'గోల్డెన్ అవర్'పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో శ్రమదానం చేసి పరిశుభ్రతను కాపాడాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**హుస్నాబాద్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సైదాపూర్, ఎల్కతుర్తి, బీమదేవరపల్లి, అక్కన్నపేట మండల కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు బొట్టు పెట్టి చీరలు అందజేసి, 39 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "ఆడబిడ్డల ఆశీర్వాదం దేవుని ఆశీర్వాదం కన్నా గొప్పది. తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డలందరికీ సారే పెడుతోంది. మీ ఆశీర్వాదం ప్రభుత్వంపై ఉండాలి" అని అన్నారు. ధాన్యం కొనుగోలు, సోలార్ ప్లాంట్లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు అన్నీ మహిళలతో నడుస్తున్నాయని పేర్కొన్నారు.సిరిసిల్లలో తయారైన నాణ్యమైన చీరలను మహిళా సంఘాల ద్వారా 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు అందజేయాలని, ఇంకా సభ్యులు కానివారు సంఘాల్లో చేరాలని సూచించారు. మహిళా సంఘాలు బ్యాంకుల మాదిరిగా అప్పులు ఇవ్వగలవని, వాటి ద్వారా కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఇటీవల జరిగిన సర్వేలో ఉన్నత స్థితికి కారణం డబ్బు లేదా కులం కాదని, ఉన్నత విద్యే కుటుంబాలను ముందుకు తీసుకెళ్తుందని తేలిందని మంత్రి పేర్కొన్నారు. పిల్లలకు మంచి చదువులు నేర్పించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించాలన్నారు. హైదరాబాద్‌లోని ఎంఎన్జె క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ప్రతి మండలంలో క్యాన్సర్ స్క్రీనింగ్, కరీంనగర్ లయన్స్ క్లబ్ ద్వారా కంటి పరీక్షలు, ప్రతి మండలానికి ఒక మెడికల్ కాలేజీ దత్తత తీసుకుని వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు."తల్లిగారి నుండి వచ్చే సారే ఎంత ముఖ్యమో, ప్రభుత్వం అందించే సారె కూడా అంతే ముఖ్యమైంది" అని మంత్రి పొన్నం ప్రభాకర్ భావోద్వేగంగా పేర్కొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

### కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత




**హుస్నాబాద్ నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కోహెడ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు బొట్టు పెట్టి చీరలు అందజేసి, 22 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అయ్యప్ప ఆలయానికి 10 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, డీఆర్డీవో జయదేవ్, ఆర్డీవో రామ్మూర్తి తదితర నేతలు, అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు, బస్సులు అందజేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు చీరలు పంపిణీ జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దామని, ప్రతి మండలంలో కాన్సర్ స్క్రీనింగ్, మెడికల్ కాలేజీల ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కులం, మతం, రాజకీయాలు కాదు, విద్యే కుటుంబాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని సర్వేలో తేలిందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని, రైతుల త్యాగాలను గుర్తించి వారికి ధన్యవాదాలు తెలిపారు."ఆడబిడ్డలతో సమానంగా మిమ్మల్ని చూసుకుంటాను, మీకు ఏ కష్టం రానివ్వను" అని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# కేంద్ర బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై నిరసనకు పిలుపు




**హుస్నాబాద్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక -రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన కలెక్టరేట్ ముందు జరగబోయే ధర్నాలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు.స్థానిక ముకుందలాల్ మిశ్రా భవనంలో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల పనిగంటలు పెంచి శ్రమ దోపిడీ చేయాలని కుట్ర పన్నిందని విమర్శించారు. దేశ సంపదను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ, అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గి రైతాంగానికి నష్టం కలిగించే విధంగా దిగుమతులపై సుంకాలను తగ్గించిందని అన్నారు.పంటలకు గిట్టుబాటు ధర లేకుండా, ఇన్పుట్ సబ్సిడీలను తగ్గించి, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి, 7 కోట్ల మంది ప్రజల జాబు కార్డులను తొలగించడం ద్వారా పేద ప్రజలను రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం, వ్యవసాయ కూలీలు ఐక్యంగా బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటం చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ నెల 26వ తేదీన కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలకు వేల సంఖ్యలో ప్రజానీకం హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్, వడ్ల రాజు, జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్, జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్ల దోపిడీపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల డిమాండ్



**హుస్నాబాద్ నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో ఐకెపి మరియు సొసైటీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం విక్రయించిన రైతులు మిల్లర్ల వద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.రైతులు సరైన తేమ పరీక్షల తర్వాతే ధాన్యం కాంట్రాక్టు పెట్టారని, అయినప్పటికీ మిల్లర్లు నూకల పేరుతో, తాలు పేరుతో ట్రాక్టర్లను ఆపుతూ దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఐకెపి, సొసైటీ అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని తీవ్రంగా విమర్శించారు.రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ రెవెన్యూ, ఆర్డీవో, వ్యవసాయ శాఖ, ఐకెపి అధికారుల పాత్ర పూర్తిగా విఫలమైందని, దీనివల్ల మిల్లర్లు రెచ్చిపోతున్నారని ఆయన అన్నారు.కాబట్టి జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకొని మిల్లర్లపై పూర్తి స్థాయి విచారణ జరిపి, నూకల తాలు పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి ఐకెపి కేంద్రాలు, సొసైటీ కేంద్రాలు, ఆర్డీవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యుడు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తామని వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## రాష్ట్రపతి నిలయంలో భారత్ కళ మహోత్సవం సందర్శించిన వలస సుభాష్ చంద్రబోస్




**హుస్నాబాద్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరుగుతున్న భారత్ కళ మహోత్సవాన్ని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ చే సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ భారతదేశం సంస్కృతి, వంటలు, హస్తకళలు, చేనేత అల్లికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, దేశీయ బృందాల సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందించేందుకు ఇలాంటి మహోత్సవాలు దోహదపడతాయని అన్నారు.ఈ సందర్శనలో రాష్ట్రపతి నిలయం పిఆర్ఓ, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపెల్లి సంధ్య గౌడ్, ఎద్దు మమత, కేశ బోయిన రమ, ఈర్ల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు



**పెద్దపల్లి,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు గారు సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించారు.ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి సురేష్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షునికి ఘన సన్మానం..

**మందమర్రి నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా నూతన 'డిసిసి' అధ్యక్షులుగా ఎన్నికైన పిన్నింటి రఘునాథరెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోజు రఘునాథరెడ్డిని ఆయన నివాసంలో కలిసి పూల మొక్కను అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు దక్కిన నిజమైన గౌరవం డిసిసి అధ్యక్షునిగా రఘునాథ్ రెడ్డి నియామకం అని అన్నారు.కాంగ్రెస్ అనుబంధ ఎన్.ఎస్.యు.ఐ,యువజన కాంగ్రెస్ నాయకునిగా అంచలంచెలుగా ఎదుగుతూ నేడు జిల్లా పార్టీ రథ సారధిగా నియమితులు కావడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో సారంగపల్లి మాజీ సర్పంచ్ కమల మనోహర్‌రావు, నాయకులు ఓదెలు,సంపత్ రావు, దుర్గం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సముద్రాల గ్రామానికి ఒక్కసారి కూడా ఎస్సీ రిజర్వేషన్ ఎందుకు రాలేదు?

**హుస్నాబాద్,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోహెడ మండలంలోని సముద్రాల గ్రామపంచాయతీకి ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ అవకాశం రాకపోవడం స్థానిక దళిత వర్గంలో తీవ్ర ఆవేదనకు కారణమైంది.1952 నుండి రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలవుతున్నా, ఈ గ్రామానికి ఎప్పుడూ ఎస్సీ రిజర్వేషన్ కేటాయించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడూ జనరల్ లేదా బీసీ మహిళ, బీసీ జనరల్‌గా కేటాయించబడుతుండగా, దళితులకు మాత్రం అవకాశం ఇవ్వలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం సముద్రాల గ్రామం ఎస్సీలకు కేటాయించబడినప్పటికీ, రాజకీయ నాయకుల అవకతవకల కారణంగా మైసంపల్లి జనాభాను సముద్రాలకు చూపించి, సముద్రాల జనాభాను మైసంపల్లికి చూపినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో ఎస్సీ జనాభా తక్కువగా ఉన్న గ్రామాలకు రిజర్వేషన్ లభించగా, సముద్రాలకు మాత్రం అవకాశం రాలేదని వారు




పేర్కొన్నారు."మేము కేవలం ఓట్లు వేయడానికి పనికివస్తామా? మా గ్రామ పరిస్థితి అధికారులకు కనబడదా? ఎస్సీ రిజర్వేషన్ ఎందుకు ఇవ్వడం లేదు?" అని గ్రామస్థులు ప్రశ్నించారు.హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి, రొటేషన్ పద్ధతిలో ఈసారి సముద్రాల



గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.దళిత వర్గానికి ఇప్పటివరకు సర్పంచి పదవి దక్కకపోవడం బాధాకరమని, ఈసారి కూడా అవకాశం రాకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్థులు హెచ్చరించారు.

## వెనిజువెలాలో అధికార మార్పిడి తప్పదా?

### కొత్త వ్యూహాలతో సిద్ధమవుతున్న అగ్రరాజ్యం



**వాషింగ్టన్, - నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను గద్దె దించడానికి అమెరికా తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేసింది. రానున్న కొద్ది రోజుల్లో వెనిజువెలా లక్ష్యంగా అమెరికా కొత్త తరహా ఆపరేషన్లు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని, నికోలస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా వాషింగ్టన్ తన ప్రయత్నాలను తీవ్రం చేసిందని నలుగురు ఉన్నతాధికారులు రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. ట్రంప్ సర్కారు ఆ దేశ రాజధాని కారకాస్‌పై ఒత్తిడి పెంచుతూ కరేబియన్‌లో తన సైనిక ఉనికిని విస్తరించిందని వారు తెలిపారు. ఇది ఘర్షణలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఇద్దరు అధికారుల కథనం ప్రకారం.. కొత్త వ్యూహంలోని మొదటి దశ ప్రకారం కోవర్ట్ ఆపరేషన్లు నిర్వహిస్తారు. మదురోను గద్దె దింపేందుకు చర్చల విధానాన్ని కూడా వారు అనుసరిస్తారని పేర్కొన్నారు. కాగా, ఇప్పటికే వెనిజువెలా సముద్ర జలాల్లో అమెరికా మిలిటరీ పెద్దయెత్తున తిష్టవేసి, ఏ క్షణంలోనైనా దాడి జరపడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే కనీసం ఏడు యుద్ధ నౌకలు, ఒక న్యూక్లియర్ సబ్‌మెరైన్, ఎఫ్-35 ఫైటర్ విమానం, యూఎస్ నేవీ అది పెద్ద ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ మోహరించి ఉన్నాయి. అయితే వెనిజువెలాకు చైనా, రష్యాలు మద్దతుగా ఉండటంతో దాడికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడానికి తటపటాయిస్తున్నారని భావిస్తున్నారు.

## పెద్దపల్లి జోన కొత్త డీసీపీగా భూక్యా రామ్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**పెద్దపల్లి,నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ నూతన డీసీపీగా భూక్యా రామ్ రెడ్డి ఐపీఎస్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సీఐడీ విభాగంలో ఎస్పీగా పనిచేసిన ఆయన, డీసీపీ పుల్ల కరుణాకర్ స్థానంలో నియమితులయ్యారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల గర్జనపల్లి గ్రామానికి చెందిన రామ్ రెడ్డి 1989 బ్యాచ్ ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరి అంచెలంచెలుగా ఎదిగి 2020లో ఐపీఎస్ హోదా సాధించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, మహిళా శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, యువతలో నేర ప్రవృత్తుల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి వినియోగం, నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.ప్రజలు సమస్యల పరిష్కారానికి నేరుగా పోలీస్ స్టేషన్‌లు, సీఐలు, ఏసీపీలు లేదా అవసరమైతే డీసీపీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు.

# హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటా..!

## నాయకత్వ మార్పు వార్తలపై సిద్ధరామయ్య ఆసక్తికర వ్యాఖ్యలు..!

**న్యూఢిల్లీ - నవంబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కన్నడ నాట ముఖ్యమంత్రి మార్పు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో ఈ అంశం రాజకీయ గందరగోళానికి దారి తీస్తున్నది. నిన్నటి వరకు తానే ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని చెప్పిన సిద్ధరామయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని వెల్లడించారు. హైకమాండ్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుందని ప్రశ్నించగా.. సిద్ధరామయ్య త్వరలోనే నిర్ణయం తీసుకుంటారన్నారు. సిద్ధరామయ్య బెంగళూరులోని నివాసంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలిశారు. సమావేశం అనంతరం సిద్ధరామయ్య మాట్లాడుతూ పార్టీ, స్థానిక సంస్థల ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలపై చర్చించినట్లు తెలిపారు.మంత్రివర్గంపై ఎలాంటి చర్చ జరుగలేదన్నారు. నాయకత్వ మార్పు కేవలం ఊహాగానాలు మాత్రమేనని.. ఇదంతా మీడియా సృష్టేనన్నారు. హైకమాండ్ ఏం చెప్పినా అందరూ దాన్ని అంగీకరించాలన్నారు. అది నేను అయినా.. డీకే శివకుమార్ అయినా



అంగీకరించాల్సిందేనన్నారు. శుక్రవారం సిద్ధరామయ్య నాయకత్వ మార్పు, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై నిర్ణయం పార్టీ అగ్ర నాయకత్వంపై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్యానించారు. దీనిపై అగ్రనాయకత్వం ఏదైనా చెప్పిందా? అని ప్రశ్నించగా.. 'మనం ఏమీ చేయలేం. కొంతమంది దీని గురించి ముందే చర్చించుకునేవారు. ఇప్పుడు వారు (ఢిల్లీకి) వెళ్లి ఉండవచ్చు. చివరికి.. నేను, శివకుమార్ హైకమాండ్ చెప్పేది వినాలి, అంగీకరించాలి. తర్వాతి రెండు బడ్జెట్‌లను మీరే ప్రవేశపెడుతారా? అని ప్రశ్నించగా.. దీన్ని మీరెందుకు అడుగుతున్నారు? అవును నేనే కొనసాగిస్తా. తదుపరి బడ్జెట్‌ను నేను ప్రవేశపెడతా?'నన్నారు. సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలపై డీకే స్పందిస్తూ.. సీఎం సిద్ధరామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. అందరం కలిసి పని చేస్తామన్నారు. రాష్ట్రంలో 140 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తాను నాయకుడినని.. తాను వర్గపోరును నమ్మనన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్‌లో చీలికల నేపథ్యంలో కర్నాటక ఇన్‌చార్జిగా ఉన్న ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్‌దీప్ సుర్జేవాలా నాయకత్వ మార్పు అంశంపై ఎవరూ బహిరంగ ప్రకటనలు చేయొద్దని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులను హెచ్చరించారు. కనీసం 15 మంది ఎమ్మెల్యేలు, దాదాపు డజను మంది శాసనమండలి సభ్యులు ఢిల్లీలో మకాం వేసి, డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయాలని పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తెస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నివేదికల ప్రకారం.. 2023 ఒప్పందం ప్రకారం సిద్ధరామయ్య, శివకుమార్ ఇద్దరూ రెండున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రులుగా పనిచేయడానికి అంగీకరించారని.. ఈ క్రమంలో డీకే వర్గీయులు నాయకత్వ మార్పు కోసం డిమాండ్ చేస్తున్నారు.